# మబ్బు విడిన చినుకు

**- అభిమన్యు**

ఆకాశం మబ్బు పట్టి ఉంది. మూసిన దుప్పటి కప్పుకున్నట్టు. ఉదయం నుంచి అలానే ఉంది. ఏ క్షణంలో నైనా వర్షం వచ్చేట్టుగా ఉంది. అందుకే స్కూల్ నుంచి తొందరగా ఇంటికి వచ్చేసాను.

వరండాలో సైకిల్ స్టాండు వేస్తుంటే - ''గుడీవినింగ్ డాడీ! అయిదు నిముషాల్లో కాఫీ రెడీ... ఈలోగా డ్రెస్ ఛేంజ్ చేసుకోండి...'' నా కూతురు సంధ్య తుర్రుమని వచ్చింది.

''అలాగే చైల్డ్..!'' సంధ్య నుదుటును సుతారంగా ముద్దాడి 'మై స్వీట్ గర్ల్' అని మెచ్చుకున్నాను.

నేను డ్రెస్ ఛేంజ్ చేసుకుని ఈజీ చైర్‌లో కూర్చున్నాను. ఈలోగా సంధ్య కప్పుతో కాఫీ అందిస్తూ ''హావిట్ డాడీ!'' అంది.

కాఫీ సిప్ చేసి ''ఆహా! వండర్‌ఫుల్... రోజుకి ఒక్కసారైనా నీ చేతి కాఫీ తాగకపోతే ఈ డాడీ బతకలేడమ్మా...'' అని ఎప్పటిలాగే మెచ్చుకున్నాను.

''ప్రో... డాడీ! రోజూ ఇదే డైలాగ్..''

నిజమే. టి.వి.లో రేపటి ప్రసారాలు చెప్పినట్టు. ఉదయం పూట ప్రసారాలు ఉదయం ప్రసారాలని, సాయంత్రం వేళ ప్రసారాలు సాయంత్రం ప్రసారాలని నేను కాఫీ తాగిన ప్రతిసారి ఇలా అంటుంటే సంధ్య ఉడికిపోతుంది.

నా మెడ చుట్టూ రెండు చేతులు వేసి ''డాడీ! చిన్న రిక్వెస్ట్...'' నా చెంపకు తన చెంపను ఆన్చి అంది.

''ఏమిటో!'' నేనూ కనుబొమ్మలెగరేస్తూ అన్నాను.

''ఊ...ఊ... అరుణా వాళ్లింటికి వెళ్తాను...'' అంద బుంగమూతి పెట్టి.

ఖాళీ కప్పు కింద పెట్టి ''ఇప్పుడా!'' అని ఆశ్చర్యపోయాను.

''అదేంటి డాడీ... టైమెంతయ్యిందని! అయినా ఇలా వెళ్లి అలా వచ్చేస్తానుగా..'' నేనేం చిన్నపిల్లను కాదు సుమా అని అర్థం వచ్చేట్టుగా అంది.

''ఈ నాన్సి నువ్వు ఎప్పుడూ చిన్నపిల్లవే'' సంధ్యను నా ఒడిలోకి లాక్కొని ''ఈరోజు హోమ్ వర్క్ లేదా..?'' అడిగాను.

పెదవులు విరిచి, కనుగ్రుడ్లు గుండ్రంగా తిప్పి, రెండు చేతులతో సైగ చేసింది లేదని.

''అయితే వెళ్లి త్వరగా రావాలి. బయట చలిగా ఉంది. వర్షం కూడా వచ్చేట్టుగా ఉంది. ఈ చల్లగాలిలో తిరిగితే నీకు జలుబు చేస్తుంది. ఏం?'' అని పర్మిషన్ ఇచ్చాను.

''మంచి నాన్న!'' అని నా బుగ్గల మీద ముద్దులు పెట్టి తుర్రుమంది నా సంధ్య.

నేను శారదను ప్రేమించాను. అభిమానించాను. ఆరాధించాను. ఒక్క మాటలో చెప్పాలంటే నా ప్రాణం కన్నా మిన్నగా చూసుకున్నాను. మా ఇద్దరి కలల పంట సంధ్య. మా వలపుల జల్లు సంధ్య. మా ప్రేమ ఫలం సంధ్య.

సాఫీగా, ఆనందంగా సాగిపోతున్న నా సంసార నౌకకు చిన్న సుడిగుండం ఎదురైంది. నా నౌకకు చుక్కాని అయిన నా శారద ఆ సుడిగుండంలో చిక్కుకు పోయింది. అతి నిర్దాక్షిణ్యంగా నన్నూ, నా కూతురిని వదిలి వెళ్లిపోయింది.

జీవితాంతం ఒక్కటిగా జీవించాల్సిన భార్యాభర్తలు ఏ కారణం చేతనైనా విడిపోయినపుడు లేదా విధివశాత్తు ఎవరో ఒకరు చనిపోయినపుడు ఎక్కువగా నష్టపోయేది కష్టపడేది భర్త.

భార్య అయితే ఏడ్చి ఏడ్చి పరిస్థితులకు తగ్గట్టుగా కొత్త జీవితానికి అలవాటు పడుతుంది. తండ్రిని గాని, అన్నను గాని, పిల్లలను గాని ఆశ్రయించి వాళ్లను అండగా ఉంచుకుని ఉన్నంతలో తన జీవితానికి కొత్త నిర్వచనం చెప్పుకునేందుకు ప్రయత్నిస్తుంది. కాని... భర్త పరిస్థితి ఇందుకు వ్యతిరేకంగా ఉంటుంది. అతగాడు పైకి ఏడవడు. పొంగిపొరలే దుఃఖాన్ని గొంతుకలో దిగమింగు కుంటాడు. తన పెదవుల బిగువున దాచుకుంటాడు. మనసును దహించి వేస్తున్న బాధ గురించి ఎవరితోనూ చెప్పుకోలేడు.

శారద నన్ను విడిచి వెళ్లిపోయాక నన్ను రెండో పెళ్లి చేసుకోమన్నారు. ''అలా కూర్చుని బాధపడితే, ఒళ్లు కొవ్వెక్కి లేచిపోయిన ఆ ముండ తిరిగి వస్తాదా!? నాకు జీవితం చాలా ఉంది. నీ కోసం కాకపోయినా ఆ చంటి దాని కోసమైనా పెళ్లి చేసుకోమని...'' అమ్మ, అక్క, బావ, చెల్లెలు - బలవంతం చేసారు. అప్పటికి సంధ్యకు ఐదేళ్లు.

అయినా నేను వినలేదు. నా భార్యను మరిచిపోలేదు. ఆమె నానుండి వెళ్లిపోయినా ఆమె తలపులు నన్ను వీడలేదు. ఆమె రూపం నా గుండెల్లో చెరిగిపోలేదు.

బయట వాన చిన్నగా కురుస్తోంది. వేడి పెనం మీద నీళ్లు చిలకరించినట్టు శబ్దం, సిగరెట్ వెలిగించి గుండెల నిండా పొగ పీల్చి వదిలాను. సంధ్య రాక కోసం వీధి గుమ్మం వైపు మాటి మాటికి చూస్తూ కాలు కాలిన పిల్లిలా గదిలో - తిరుగుతున్నాను.

సంధ్య టెన్త్ చదువుతోంది. తన ఐదేళ్ల ప్రాయంలో శారద వదిలి వెళ్లిపోయింది. మీ అమ్మ చనిపోయిందని, పిచ్చాసుపత్రిలో ఉందని ఎన్నిమార్లు ఎంతమంది మభ్యపెట్టినా, నిజం మాత్రం సంధ్యకు తెలుసు. అమ్మ నాన్నను విడిచి వేరొకరితో





లేచిపోయిందని.

తల దించుకుని, నెమ్మదిగా లోనికి వస్తున్న సంధ్యను చూసి ''సంధ్యా! ఏమ్మా అలా ఉన్నావ్..! ఇంతసేపు ఉండిపోయావ్..'' అని అడిగాను.

సంధ్య మాట్లాడకుండ దించిన తల ఎత్తకుండా కుర్చీలో కూర్చుంది. విషయం అర్థం కాక ఆమె ముందు నేలమీద మోకాళ్ల మీద కూర్చుని ''కన్నా..!'' అని ఆమె ముఖాన్ని రెండు చేతుల్లోకి తీసుకుని చూసాను. మరుక్షణం అదిరిపడ్డాను.

సంధ్య కనులు ధారాపాతంగా వర్షిస్తున్నాయి. నా బంగారు తల్లికి ఏం కష్టం వచ్చిందో! ఏమో! వెక్కి వెక్కి ఏడుస్తోంది. మునుపెన్నడూ ఇలా ఏడవడం నాకు తెలీదు.

''సంధ్యా! ఎందుకురా... ఏమైందమ్మా! చెప్పు... నా ఒడిలోకి తీసుకుని గుండెలకి హత్తుకుని అడిగాను. నన్ను గట్టిగా పట్టుకుని ఏడవసాగంద.

''ఒరేయ్! ఏది... ఇటు చూడు! నా బుజ్జి కన్నా! ఎందుకురా ఏడుపు..!'' సముదాయిస్తూ కన్నీరు తుడిచి, బుగ్గల మీద ముద్దులు పెట్టి ''ఏమైందమ్మా..!?'' అని అడిగాను.

సంధ్య నా ముఖాన్ని పరిశీలనగా చూసి ''డాడీ... నాకు... నాకు అమ్మ ఉంటే బాగుణ్ను కదా..!'' అంది.

భార్యాభర్తల మధ్య ప్రేమ, అభిమానం, ఆర్థిక సంబంధమైన అనుబంధాలే కాదు. కనిపించని ఇతర బాధ్యతలు ఉంటాయి.

శారద వెళ్లిపోవడంతో నా బ్రతుకు దుర్భరమై పోయింది. ఏ రైలు కిందో తలపెట్టి చనిపోదామనుకున్నాను. కాని... మూర్తీభవించినట్లు... ముమ్మూర్తులా శారద రూపంతో పుట్టిన సంధ్యను చూసి ఆ పని చేయలేక పోయాను. ఎవరు ఎన్ని విధాలు చెప్పినా వినిపించుకోకుండా, మరో స్త్రీ గురించి ఆలోచించకుండా నా సంధ్యను అల్లారు ముద్దుగా చూసుకున్నాను. 'సంధ్య'కు అమ్మ లేదనే మాటే గాని... అమ్మా, నాన్నా నేనే అయి ఏమంటి కష్టం రాకుండా చూసుకున్నాను.

ఈరోజు 'అమ్మ ఉంటే బాగుణ్ను' అని అన్నప్పుడు నా నోటి వెంట మాట రాగా ఆశ్చర్యంగా సంధ్యవైపు చూస్తుండిపోయాను.

శారదకు నాతో పెళ్లి ఇష్టం లేదనే విషయం - మా పెళ్లి జరిగి ఆ మూడు రాత్రులు గడిచిపోయాక తెలిసింది. ''ఆఫ్ట్రాల్ ఒక స్కూల్ టీచర్‌ని పెళ్లి చేసుకోవడమంటే దరిద్రపు పని మరొకటి లేదండి. నేను సన్నగా, బక్కగా ఉంటానని, నా జుత్తు పలచగా ఉండి చిన్నపిల్లాడి - మాదిరి మాటి మాటికి నుదురు మీద పడతుందని,నా బుగ్గలు లోతుకు పోయి ఉంటాయని, నా ముక్కు డొక్కు ముకు అని ఇలా

ఎవరి దగ్గరో అనడం కాదు... నా దగ్గరే, నా ముఖం మీద 'ఫెడేలు' మని కొట్టి చెప్పినట్లు అనేది.

నేను కట్నం. ఆశించకుండా శారదను పెళ్లి చేసుకోవడానికి ఒకే ఒక్క కారణం ఉంది. అది ఆమె అందం. శారద అందంగా ఉంటుంది అంటే సరిపోదు. చాలా అందంగా ఉంటుంది. బంగారు తీగెలా, సన్నజాజి మొగ్గలా. ఆమె నాకంటే కొంచెం పొడుగు, మంచి పర్సనాలిటీ. ఆమె అందం మీద ఆమెకు చాలా కాన్ఫిడెన్స్.

శారదకు చాలా కోరికలు ఉన్నాయి. బాగా డబ్బున్న అందమైన మగాడు మొగుడు కావాలని. కారుల్లో తిరగాలని, డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెట్టాలని. అయితే తను మధ్య తరగతి కుటుంబంలో పుట్టాననే విషయం మరిచి పోతుంది. అందరి ఆడపిల్లలలాగే తను కూడా గాలిలో మేడలు కట్టేది. అయితే తనకు తెలియని విషయం ఒకటుంది. నేలమీద కట్టిన మేడలే కూలిపోతున్నాయని.

శారద నేను కలిసి సినిమాకెళ్లినా, బజారుకెళ్లినా అందరి కళ్లు శారదమీదే. ఆ విషయం ఆమెకు తెలుసు. అందుకే అప్పుడప్పుడు గర్వంగా నా వైపు చూసేది. ఆమె పక్కనున్న నన్నూ చూస్తారు. ఎవరీ అక్కుపక్షి అని. కాకి ముక్కుకి దొండపండని.

మా పక్క పోర్షన్‌లో రాజశేఖరం అద్దెకు దిగాడు. అతను ఏదో కంపెనీ ఇంజనీర్‌గా చేస్తున్నాడు. యువకుడు. ఇంకా పెళ్లి కాలేదు. ఆరు అడుగుల ఎత్తు, ఉంగరాల జుత్తు, పొడవైన ముక్కు, అందమైన నవ్వు. చిలిపి చూపులు, చూడ్డానికి అందంగా, సినీ హీరోలా ఉన్నాడు.

రాజశేఖరం అప్పుడప్పుడూ మా ఇంటికి వస్తుండేవాడు. మా పాపను ఎత్తుకుని ముద్దాడే వాడు. ఏవేవో కబుర్లు చెబుతుండే వారు. శారద కళ్లు చేరడేసి చేసుకుని రాజశేఖరం వైపు ఆబగా చూడటం నేను గమనించక పోలేదు.

రాజశేఖరం నాకన్నా అందంగా ఉంటాడు. నేను కూడా అందంగా ఉంటానని అనట్లేదు. నా భార్య ఎప్పుడో చెప్పేసింది నేను అందంగా ఉండనని. అయినా మనసాప్పక అప్పుడప్పుడు అద్దంలో చూసుకుంటుంటాను నా ప్రతిరూపం. ఏమిటో మరి - నాకు మాత్రం 'బాగానే ఉన్నాను' - అనిపిస్తోంది.

ఆరోజు పీరియడ్స్ ఏం కాకపోవడం చేత మధ్యాహ్నం మూడు గంటలకే ఇంటికి వచ్చేసాను. ముందు గదిలో సంధ్య బొమ్మలతో ఆడుకుంటుంది. దాన్ని ఎత్తుకోబోతుంటే బెడ్‌రూం నుంచి నవ్వులు వినిపించాయి. శంకిస్తూనే బెడ్‌రూంలోకి నడిచాను. బెడ్‌మీద శారద, రాజశేఖరం అర్థనగ్నంగా ఉన్నారు. నన్ను చూసి వాళ్లు కంగారు పడ్డం చూసాను. ఇక అక్కడ ఉండలేక బయటికి వచ్చేసాను.

నా స్థానంలో వేరెవరైనా ఉంటే ఇద్దర్నీ నరికేసేవారు. లేకుంటే భార్యనయినా చంపేసేవారు. నేను ఏమీ చేయలేకపోయాను. అది నా చేతకాని తనమో! లేక శారద మీద నాకున్న అభిమానమో!

''వీడి పెళ్లాం ఫలానా వాడితో తిరుగుతుంది'' అని ఊరంతా చెవులు కొరుక్కోక ముందే నా దృష్టికి వచ్చింది. ఎంతో పుణ్యం చేసుకుంటే గాని ఇలాంటి దర్శనాలు దర్శించుకోలేము.

శారదకు ఖరీదైన కోరికలు, ఊహలు ఉన్నాయనే - విషయం తెలుసు. పెళ్లి అయ్యాక నా భర్త, నా పిల్లలు, నా సంసారం అనే యావలో పడి చాలామంది ఆడపిల్లల్లాగే మరిచిపోతుందని ఊహించాను. ఛ్ఛ! నా ఊహ తప్పు. పుస్తకం చూసి పిల్లలకి పాఠాలు చెప్పడం అనుకున్నాను. ఆడదాని మనసు తెలుసుకోవడం. అందుకే అంటారు సముద్రం కన్నా లోతైనది ఆడదాని మనసని. శోధించటం ఎవరితరం?

ఎక్కడెక్కడో తిరిగాను మనసు చెదిరి. అలసిపోయాను. శారీరకంగా, మానసికంగా చాలా అలసిపోయాను. ఏదో చేయాలి. ఏం చేయాలి? మొగుడ్ని కదా ఏదో ఒకటి చేయాలి.

''ఎందుకు చేసావీపని?'' అని అడుగుతాను. ఇదో వెధవ ప్రశ్న అని నాకు తెలుసు.

ఆ మాత్రం తెలీదా మాష్టారూ! అని అర్థం వచ్చేట్టుగా ఓ చూపు చూస్తుంది శారద. లేకపోతే 'ఒళ్లు కొవ్వెక్కి చేయలేదు. నా ఇష్టం. అయినా మీ మగాళ్లు తిరగ్గా లేంది నేను తిరిగితే తప్పేంటంటా?'' అని అడుగుతుంది. రంకు నేర్చినమ్మ ఏదైనా అడుగుతుంది.

పురుషులతో సమానంగా హక్కులు కావాలంటుంది గదా మహిళా లోకం.

ఇంటికి వెళ్లేసరికి ఏ అర్ధరాత్రో అయ్యింది. ఇంటికి తాళం వేసి ఉంది. నన్ను చూసి ఎదురింటాయన నా కూతురు సంధ్యను, తాళం చెవి, ఓ కాయితం నా చేతిలో పెట్టారు.

తాళం తీసి లోనికి వెళ్లాను. గదులన్నీ చీకటిగా ఉన్నాయి. లైట్లు వేసుకోవాలి మరి. లైట్ వేసి, సంధ్యను మంచం మీద పడుకోబెట్టి, చేతిలోని కాయితం విప్పి చూసాను. అది శారద నాకు రాసిన



## ట్రయినింగ్

''మా మావగారు, మావారికి మంచి ట్రైనింగు ఇచ్చారే!''

''ఏం జరిగింది?''

''అమ్మాయిని కాపురానికి పంపేటప్పుడు ఏం పంపించమంటారని మా నాన్నగారడిగితే నాలుగు కొండచీపుళ్లు, వెట్‌గ్రైండరు కావాలని అడిగారే మావారు''.


-పి.నాగభూషణం
(అమలాపురం)




## దుష్ప్రచారం

ఒక నటికి మంచి డిమాండు వస్తున్నదంటే కొంతమందికి భరించలేనంత ఉక్రోషం. అందుకనే నామీద లేనిపోనివి కల్పించి ప్రచారం చేస్తున్నారు. 'నేనే నిర్మాతనూ స్టార్ హోటల్ అడగడం లేదు... నా పారితోషికాన్ని పెంచలేదు... సరిగ్గా షూటింగులకు రాకుండా ఎగొట్టడం లేదు. కాకపోతే మాట్లాడుకున్న రెమ్యునరేషన్ సరిగ్గా ఇస్తే సంతోషిస్తానని చెబుతాను.. ఇదంతా నన్ను తెలిసిన వారికి బాగా తెలుసు. దయచేసి లేనిపోనివి నమ్మకండి, అంటున్నది సౌందర్య!

-కృష్ణాజీ



వీడ్కోలు ఉత్తరం.

మాష్టారు!

నా తల్లిదండ్రుల బలవంతంమీద మిమ్మల్ని పెళ్లి చేసుకున్నాను. అలాగే కాపురం చేసాను. ఒక పిల్లకు తల్లినయ్యాను. నా ఆశలు, కోరికలు, ఆశయాలు చంపుకుని నూతిలో కప్పలా బతికాను. ఇన్నాళ్లకు నాకు నచ్చిన వ్యక్తి దొరికాడు. అతనెవరో మీకు తెలుసు. నేను అతనితో వెళ్లిపోతున్నాను. మీ వలన పుట్టిన పాపను మీరే తీసుకోండి.

శలవు.

ఇట్లు
శారద

ఆ ఉత్తరం చదివాక శారద మీద కోపం రాలేదు. అసహ్యం వేసింది. నేనంటే ప్రేమ లేదు. అభిమానం లేదు. పైగా అందంగా కూడా లేను. మరి తన కడుపున బిడ్డ అచ్చు తనలాగే అందంగా ఉంది కదా! తనతో ఆ బిడ్డనైనా తీసుకుపోవచ్చు కదా! ఎందుకు తీసుకుపోద్దీ..? తన ఆశకి, ఆశయాలకి అడ్డు కదా! తన అందం తరిగిపోతాదని ఏనాడైనా బిడ్డకి పాలు పడితే గదా డబ్బాపాలు తప్ప...

గోడ గడియారం ఠంగ్... ఠంగ్.. మని రెండుసార్లు మోగింది. తలెత్తి చూసాను. ఇంతకు ముందు ఆ గడియారంలో సెకన్ల ముల్లు ఉండేది. దర్జాగా తిరిగేది. నేను తిరిగితే గాని ఈ నిముషాల ముల్లు గంటల ముల్లు తిరగలేవు. సమయాన్ని చూపించలేవు అనో గర్వంతో టక్... టక్మని శబ్దం చేసుకుంటూ గర్వంగా తిరిగేది. అయితే అది ఈ మధ్యనే ఊడిపోయి పడిపోయింది. పాపం సెకన్ల ముల్లుకి తెలీదు. కోడి కూయకపోయినా తెల్లవారుతుందని, తను లేకపోయినా గడియారం సమయాన్ని సూచిస్తుందని.

''అమ్మ ఉంటే బాగుణ్ను...'' అని సంధ్య అన్నప్పుడు ఇదంతా ఎలా చెప్పాలో అర్థం కాలేదు. నా కంటికి నిద్ర రాలేదు.

★ ★ ★

స్కూలుకు బయలుదేరుతుంటే పెన్ను కనిపించలేదు. అంతా వెదికాను కనిపించలేదు. అప్పుడప్పుడు నా పెన్ను తీసుకుని సంధ్య రాసుకుంటుంది.

''సంధ్యా! నా పెన్ను ఎక్కడ పెట్టావ్?'' వెతుకుతూనే అడిగాను. తను బాత్రూంలో ఉంది. ''నేను తీయలేదు డాడీ! అక్కడే ఉంటుంది'' అని చెప్పింది.

''స్కూల్కి లేటవుతుంది. త్వరగా రా...'' అని కేకేశాను. బాత్రూం నుంచి తన ఏడుపు ''డాడీ...'' అంటూ.

ఏమైందోనని గాభరా పడుతూ బాత్రూం దగ్గరికి వెళ్లాను. బాత్రూం తలుపు బాగోలేదు. దాని రేకు ఏమైనా గీరుకుపోయి రక్తం వస్తుందేమో! తలుపు తీయదు. లోపల్నుంచి ఏడుపు. అవతల స్కూలుకి టైమవుతుంది.

ఈలోగా ''సంధ్యా'' అంటూ పక్క పోర్షన్లో ఉన్న అనసూయమ్మ గారు వచ్చారు. ఆవిడ అప్పుడప్పుడూ వచ్చి పంచదార, కాఫీ పొడరు వగైరా వగైరా చేబదులు తీసుకెళ్తుంటుంది. ఇప్పుడు కూడా ఏదో తీసుకు వెళ్దామని వచ్చింది. నా పరిస్థితి చూసింది. ''నువ్వెళ్లు బాబూ! నేను తెలుసుకుంటాను'' అంది.

నేను ముందు గదిలోకి వచ్చి పచార్లు చేస్తున్నాను. కొంత సేపటికి అనసూయమ్మగారు వచ్చి ''అమ్మాయి పుష్పవతి అయ్యింది'' అని ''నేను ఇప్పుడే వస్తాను'' అని వెళ్లిపోయింది.


నాకు నవ్వు రాలేదు. ఏడుపూ రాలేదు. ఇలాంటివి ఆడవాళ్లు చూసుకోవలసిన విషయాలు. ముఖ్యంగా తల్లి. మగాడిగా తనేం చేయాలి? తనేం చేయగలడు? తల్లిలేని పిల్లల్ని పెంచడం అంటే మాటలా? అందులోనూ ఆడపిల్లల్ని.

అనసూయమ్మగారు వచ్చి నా దగ్గర డబ్బులు తీసుకుని చాప, నవధాన్యాలు అరటి పళ్లు, తమల పాకులు, పసుపు, కుంకుమ, స్వీట్లు ఇంకా ఏవేవో తెప్పించారు. ఇరుగు పొరుగు నున్న నలుగురైదుగురు ముత్తయిదువలు వచ్చారు. సంధ్యకు ఏదో చీర కట్టారు. చాపమీద కూర్చోబెట్టి హారతి ఇచ్చారు. అందరూ అక్షింతలు వేసారు. ఇదంతా అనసూయమ్మగారు దగ్గరుండి చూసుకున్నారు. నేను కూడా అక్షింతలు వేసాను.

అక్కయ్య, చెల్లెలికి ఉత్తరాలు రాసాను. అమ్మ ఎప్పుడో చనిపోయింది. లేకపోతే నా దగ్గరుండి నా కూతుర్ని చూసుకునేది. అంత అదృష్టమా ఈ జాతకానికి.

ఏడురోజులు సంధ్యను చాపమీద కూర్చోబెట్టారు. ఈ ఏడురోజులు ఎవరింటి దగ్గరి నుంచో ఒకరి ఇంటి దగ్గర నుంచి ఏదో ఒకటి తినుబండారం సంధ్యకు వచ్చేది. ఈ సందర్భంలో అనసూయమ్మగారి సహాయం మరువరానిది.

ఏడవరోజున సంధ్యకు పట్టుచీర కట్టారు. నగలు



## శీలం

''బలవంతం చేసైనా ఉషని నీతో పెళ్లికి ఒప్పిస్తాను. సరేనా'' అన్నాడు ప్రాణ స్నేహితుడు రాజేష్, నిర్మల్కి హామీ ఇస్తూ.

''వద్దు. నువ్వేం బలవంతం చేయొద్దు. ఆమెను శీలవతిగానే ఉండనీయ్'' చెప్పి వెళ్లిపోయాడు.


-లకనం మూర్తి (కాకినాడ)




## చూపించను

ఏదో చూపిస్తే ఏదో వస్తుందని మభ్యపడ్డాను. అందుకే 'మృగం' చిత్రంలో నేనూ కాస్తో కూస్తో ఎక్స్పోజ్ చేశాను. అయినా ప్రేక్షకులు మెచ్చుకోలేదు. అంటూ వాపోతోంది ఎత్తుపళ్ల మహేశ్వరి. 'మృగం' చిత్రంలో ఫొటోగ్రఫీ చూసిన వారికి చత్వారం రాక తప్పదు. అయినా ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్టు చూపించ గలడను కున్నాడు కొత్త దర్శకుడు సురేష్ వర్మ. ఇహ నేను చస్తే చూపించనంటోంది మహేశ్వరి! ఇదంతా ఎందుకు జరిగిందో!

-కృష్ణాజీ





# 1966 'పొట్టిప్లీడరు' చిత్ర శతదినోత్సవ వేడుకలు

ఆగస్టు 13వ తేదీన విజయవాడలోని ఫిల్మ్ ఛాంబర్ వారి కార్యాలయంలో పొట్టిప్లీడర్ నూరురోజుల పండుగ జరుపుకుంది శ్రీయుతులు పద్మనాభం, శోభన్‌బాబు, ముక్కామల, గీతాంజలి, వాణిశ్రీ మున్నగువారంతా పాల్గొన్నారు. బహుమతుల ప్రదానం వంటివి లేకుండా, నిరాడంబరంగా ముగిసిన ఈ సమావేశానంతరం పదివేలమందికి బీదలకు అన్నదానం చేసారు.

(ఇలాంటి ఆనవాయితీ ఈ రోజుల్లో కూడా జరిగితే శతదినోత్సవం పేరుతో పేదల కడుపులు నిండేవి) విజయార్కె

ధరించారు. చెంపలకి గంధం పూసారు. బుగ్గమీద కాటుక చుక్క పెట్టారు. ముత్తయిదువలు నవ్వుతున్నారు. గుసగుస లాడుతున్నారు. పాటలు పాడి హారతి ఇచ్చారు. వారందరి నడుమ కుర్చీలో సిగ్గుపడుతూ కూర్చుంది సంధ్య. చామంతుల మధ్య పూబంతిలా.

ఆడపిల్లలు ఎంత! ఇట్టే ఎదిగిపోతారు. తోటకూర కాడలా సృష్టిలో స్త్రీ, పురుష తేడాల్లాగే వారి ఎదుగుదల్లో కూడా తారతమ్యం లేకపోలేదు. మగపిల్లల కన్నా ఆడపిల్లల ఎదుగుదలలో సృష్టి మరింత వేగాన్ని స్పష్టతను కనబరుస్తుందనడంలో సందేహం వలదు.

ఈడొచ్చిన ఆడపిల్ల తండ్రి దగ్గర, సోదరుల దగ్గర ఇంతకు ముందులా చనువుగా మెలగలే రాసుకు పూసుకు తిరగలేరు. ఈ అవస్థ ఆడపిల్లలకే కాదు, మగపిల్లలకీ కూడా. అందుకే ఆ వయసులో ఆడపిల్లలు తల్లికి చేరువగా ఉంటారు.

ఆ రాత్రి చాలా సేపటి వరకూ నిద్రపోలేదు. అక్కయ్యా, చెల్లెలు, బావలు, పిల్లలతో ఇల్లంతా సందడిగా ఉంది. అక్కయ్య సంధ్యను తన కోడలిగా చేసుకుంటానంది. ఇప్పుడే తీసుకుపోతానంది. నవ్వి ఊరుకున్నాను.

ఇంతలో ఎవరో తలుపు కొట్టారు. సంధ్య వెళ్ళి తలుపు తీసింది. వెంట అక్కయ్య, చెల్లెలు వెళ్లారు. ''ఏం తల్లీ! ఇంకా బతికే ఉన్నావా? ఎందుకొచ్చావ్?'' అక్కయ్య నోరు వినిపించి నేను వెళ్లాను.

గడపకి ఆవతల పైమెట్టు మీద ఒకామె కూర్చుని ఉంది. ఆమె దీనంగా, బెరుకుగా చూస్తుంది. నన్ను చూసి చేతులు జోడించింది. ''నన్ను క్షమించండి...'' అని ఏడ్వసాగింది.

ఆమె ఎవరో పోల్చాను. శారద, ఎంతో అందంగా నిమ్మపండులా ఉండే శారద గాలి తీసిన బెలూన్‌లా. కళ్లు పీక్కుపోయి, బుగ్గలు లోతుకుపోయి, శరీరం శుష్కించిపోయింది.

''ఒళ్లు కొవ్వెక్కి బంగారం లాంటి మొగుడ్ని, బిడ్డని కాదని వెళ్లావు. అస్సలు నువ్వు ఆడదానివేనా! పొగరు దిగినట్లుంది తిరిగి వచ్చింది...'' అక్కయ్య గొంతు అలా సాగిపోతోంది.

శారద నా కాళ్ల మీద పడి ''నన్ను క్షమించండి... మీ కాళ్ల దగ్గర చిన్న చోటు ఇవ్వండి'' అని వెక్కి వెక్కి ఏడవసాగింది.

సంధ్య బెరుకుగా చూస్తుంది. సంధ్యను దగ్గరికి రమ్మనమని కళ్లతో పిలిచాను. దగ్గరికి వచ్చాక అడిగాను. ''నీకు అమ్మ కావాలా...?''

సంధ్య ఏం మాట్లాడలేదు. ''డాడీ!'' అంటూ నన్ను చుట్టేసుకుని ఏడవసాగింది.

''ఒరేయ్ తమ్ముడూ! నువ్వు గాని దాన్ని చేరదీస్తే నీ ఇంటికి మేమెవ్వరం రాము. తర్వాత నీ ఇష్టం. నీ కూతుర్ని నా కోడలుగా చేసుకోను... ఆ...'' అని అక్కయ్య బెదిరించింది. దానికి చెల్లెలు బావలు వంతపాడారు.

పెళ్లి అనేది ఒక సంస్కారం. నియమ బద్ధంగా బతకమని స్త్రీ పురుషులపై సమాజం వేసే ఆమోదముద్ర. వివాహ వ్యవస్థ సామాజిక కట్టుబడికి చెందినవి. కాని, స్త్రీ పురుషులు స్వార్థంతో వ్యక్తిగత సుఖసంతోషాల కొరకు మా వివాహ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారు.

అందుకే పెళ్లాన్ని కాదని మొగుడు ఎవర్తినో లేపుకుపోవడం, మొగుడికి తెలియకుండా పెళ్లాం ఎవడితోనో లేచిపోవడం. తాత్కాలిక సుఖమే జీవితం అనుకుంటారు.

శారద తన కన్నీళ్లతో నా కాళ్లను కడిగేస్తుంది.

మబ్బును వీడిన చినుకుకు తెలియదు తర్వాత తన గతి ఏమిటో?

గడియారం ఠంగ్... ఠంగ్... మని గంటలు కొడుతుంది. అటు చూసాను. ఊడిపోయిన సెకన్ల ముల్లు సరిచేయాలని పించింది.



## నాకాశక్తి లేదు

హాస్యనటులకు రాజకీయ పరంగా ఓ ప్రత్యేకత చేకూరింది. బాబూమోహన్ లక్ష్మీపార్వతి వర్గంలో చేరి అమలాపురం నుండి పార్లమెంటుకు పోటీ చేస్తుంటే... ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా అన్నపూర్ణా స్టూడియోకి వెళ్లి బ్రహ్మానందాన్ని తమ పార్టీలో చేరమని ఆహ్వానించారు. అందుకు బ్రహ్మానందం ఒప్పుకోలేదు. తనకాశక్తి లేదని... నటుడిగానే పది కాలాలు ఉండపోతానని చెప్పిన బ్రహ్మానందాన్ని కనీసం ఎన్నికల ప్రచారానికైనా వాడుకుందామని చూస్తున్నారు బాబు వర్గీయులు!

-కృష్ణాజీ

